# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 05 అక్టోబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## ఎలాంటి అపచారం జరగలేదు.. వదంతులు నమ్మొద్దు: తితిదే



తిరుమలలో ఎటువంటి అపచారం జరగలేదని, వదంతులు నమ్మొద్దని తితిదే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.తిరుమలలో ఎటువంటి అపచారం జరగలేదని, వదంతులు నమ్మొద్దని తితిదే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. “ధ్వజస్తంభంపై గరుడ ధ్వజ పటాన్ని ఎగురవేసే కొక్కి విరిగిపోయిందని, ఇది అపచారమని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. శ్రీవారి భక్తులు ఇలాంటి వార్తలు నమ్మవద్దు. సాధారణంగా బ్రహ్మోత్సవాలకు ముందే ప్రతీది తనిఖీ చేస్తాం. అవసరమైతే వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చడం సంప్రదాయం. అందులో భాగంగానే భిన్నమైన ధ్వజపటం తాలూకా కొక్కిని అర్చకులు తొలగించి దాని స్థానంలో కొత్త దాన్ని ఏర్పాటు చేశారు. ఈ లోగా ఏదో అపచారం జరిగినట్టుగా కొన్ని మాధ్యమాలు ప్రసారం చేయడం దురదృష్టకరం. తిరుమలలో ఎలాంటి అపచారంజరగలేదు. భక్తులు ఇలాంటి వదంతులు నమ్మవద్దనితెలియజేస్తున్నాం” అని తితిదే ఒక ప్రకటనలో తెలిపింది.

## యూట్యూబ్ కీలక అప్డేట్..

**ప్రజా గొంతుక డెస్క్**




ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్ఫాం యూట్యూబ్ గుడ్ న్యూస్ చెప్పింది. షార్ట్స్ వీడియోల నిడివిని సమయాన్ని పెంచింది. కొత్త కొత్త ఫీచర్లను అందుబాటులోకి తెస్తుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక ప్రకటన చేసింది.. ఇప్పటి వరకూ 60 సెకెన్ల వరకూ ఉన్న షార్ట్స్ మాత్రమే అప్లోడ్ చేసుకునే వీలుండేది. అయితే, ఈ నిడివిని 3 నిమిషాల వరకూ పెంచుతూ యూట్యూబ్ నిర్ణయించింది. అక్టోబర్ 15 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది.

## దొడ్డు వడ్లకు కూడా రూ.500బోనస్‌చెల్లించాలి..

**ప్రజా గొంతుక డెస్క్**



రైతులు పండించిన దొడ్డు వడ్లకు కూడా రూ. 500 బోనస్ వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రేవంత్ సర్కార్ను డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అంటున్న ముఖ్యమంత్రికి రైతులకు రైతు భరోసాకి, దొడ్డు వడ్ల బోనస్కు పైసలు లేవా అని కేటీఆర్ నిలదీశారు. లక్షలాది మంది రైతులకు పంగనామాలు పెడతామంటే ఊరుకోం. వానాకాలం సీజన్ పూర్తవుతున్న రైతుభరోసా ఊసేలేదు. మీ ముడుపుల మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఉంటయ్? రైతులకు ఇచ్చేందుకు డబ్బులు లేవా? అని నిలదీశారు. ఇప్పటికైనా అవినీతి ఆలోచనలు మానేసి రైతులకిచ్చిన హామీలపై దృష్టి పెట్టు. రైతు రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రైతులు పండించే ప్రతి క్వింటాలు ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిన్న జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలోనూ దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్, ఈ వర్షా కాలానికి సంబంధించి రైతు భరోసా సాయం పైన తేల్చకుంట కప్పదాటు వైఖరి అనుసరించిన ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. అదే విధంగా వానాకాలం సీజన్ పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ రైతు భరోసా ఊసే ఎ లేదని ప్రశ్నించారు

## త్వరలో ఆర్ ఓ ఆర్ చట్టం

**ప్రజా గొంతుక డెస్క్**



ధరణి పోర్టల్ ను త్వరలో ఆర్ ఓ ఆర్ చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది.. పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఇక, వెంటనే మరమ్మత్తులు మౌలిక వసతులు కల్పిస్తాం.. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు.. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈనెల 7వ తేదీత ప్రజా ప్రభుత్వం ఏర్పాడి 10 నెలలు పూర్తి అవుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేక పోయాం.. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం.. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తాం.. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తాం.. రుణ మాఫీ కానీ రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాలు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు.. 10 ఏళ్లలో బీఆర్ఎస్ రైతులకు ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే.. ప్రతిపక్ష పార్టీలు పోరం బోకు మాటలు మాట్లాడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.

## పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయి

**ప్రజా గొంతుక డెస్క్**



అన్ని మతాలను పవన్ కళ్యాణ్ సమానంగా చూడాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. ఒక మతానికే ప్రతినిధిగా పవన్ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆ వేషం వేసుకుని హిందూ మతం గురించి మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ చర్యల వల్ల ఇతర మతాలను ఆచరించే వారిలో అభద్రతా భావం ఏర్పడదా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డైరెక్షన్లో పవన్ కళ్యాణ్ యాక్ట్ చేస్తున్నారని షర్మిల విమర్శలు చేశారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణా ఏఐసీసీ అగ్రనేత హుల్ గాంధీపై విమర్శలు చేయడం పెద్ద జోక్ అని విమర్శించారు. అధికారం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎంగా అన్నివర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇవాళ(శుక్రవారం) షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... అన్ని మతాలను పవన్ కళ్యాణ్ సమానంగా చూడాలని కోరారు.ఒక మతానికే ప్రతినిధిగా పవన్ వ్యవహారిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఆ వేషం వేసుకుని హిందూ మతం గురించి మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ చేశారు. పవన్ చర్యల వల్ల ఇతర మతాలను ఆచరిం వారిలో అభద్రతా భావం ఏర్పడదా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డైరెక్షన్లో పవన్ కళ్యాణ్ యాక్ట్ చేస్తున్నారని విమర్శలు చేశారు.ఆర్.యస్.యస్ భావజాలం బీజేపీ పాటిస్తుందని వైఎస్ షర్మిల ఆరోపించారు.జనసేన సెక్యులర్ పార్టీ అనుకున్నామని.. కానీ పవన్ కూడా ఆర్.యస్.యస్ సిద్ధాంతంతో వెళ్తున్నారా అని వైఎస్ షర్మిల నిలదీశారు. మణిపూర్లో క్రైస్తవులపై ఊచకోత కోస్తే పవన్ ఎందుకు మాట్లాడరని వైఎస్ షర్మిల అడిగారు. ఇతర మతాల వారు ఓట్లు వేస్తేనే పవన్ గెలిచారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పుడు ఒకే మతం అంటున్న పవన్ను ఇతర మతాల వారు ఆదరిస్తారా అని వైఎస్ షర్మిల నిలదీశారుమండిపడ్డారు

## చంద్రబాబుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**ప్రజా గొంతుక డెస్క్**



ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితోమత విశ్వాసాలను ఎలా రెచ్చగొట్టారో సుప్రీంకోర్టు అర్థం చేసుకుందన్నారు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి. పొలిటికల్ డ్రామాలు చేయవద్దని సుప్రీంకోర్టు గట్టిగా చెప్పిందని వైఎస్ చెప్పుకొచ్చారు. అయినప్పటికీ టీడీపీ ఇప్పటికీ అసత్య ప్రచారమే చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై వైఎస్ జగన్ స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు నిజ స్వరూపాన్ని సుప్రీంకోర్టు ఎత్తి చూపించింది. చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసాలను ఎలా రెచ్చిగొట్టారో సుప్రీంకోర్టు అర్థం చేసుకుంది. పొలిటికల్ డ్రామాలు చేయవద్దని సుప్రీంకోర్టు గట్టిగా చెప్పింది. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసినట్టుగా చంద్రబాబు అసత్య ప్రచారం చేశారు. ఈ విషయంలో చంద్రబాబుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. చంద్రబాబు స్వయంగా వేసుకున్న సిట్ను సుప్రీంకోర్టు రద్దు చేసిందన్నారు.

# సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన

సూర్య ప్రకాష్ రావుని సన్మానించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కల్వకుర్తి సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావుని కల్వకుర్తి తిలక్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి సన్మానించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఁ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సందర్భంగా మాట్లాడుతూ, కార్మికుల తరపున ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర పోషించాడని, రెండోసారి అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావుని సందర్భంగా ఉప్పల వెంకటేష్ అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉప్పల వెంకటేశ్ అన్న సైన్యం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ,బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు ధారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భగత్ సింగ్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వి కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు, అల్లుడు కృష్ణ ,శ్రీశైలం యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

# హెూటల్ యాదాద్రి గ్రాండ్ హెూటల్ ప్రారంబోత్సవం లో పాల్గొన్న

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గొంతుక /తెలంగాణ బ్యూరో



షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ వద్ద నూతన హెూటల్ యాదాద్రి గ్రాండ్ ప్రారంభోత్సవం లో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని హెూటల్ యజమాని నడికుడ రఘునాథ్ యాదవ్ తదితరులకు శుభాభినందనలు తెలియజేశారు. మంచి వ్యాపార అభివృద్ధి కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. విష్ణువర్ధన్ రెడ్డిని హెూటల్ యాజమాన్యం శాలువాతో సత్కరించారు.

# హెూటల్ యాదాద్రి గ్రాండ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

విశిష్ట అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు వై. అంజయ్య యాదవ్ ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ వద్ద నూతన హెూటల్ యాదాద్రి గ్రాండ్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిపట్టణ ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు, వై అంజయ్య యాదవ్, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. హెూటల్ యజమాని స్థానిక మీద నడికుడ రఘునాథ్ యాదవ్ తదితరులకు శుభాభినందనలు తెలియజేశారు. మంచి వ్యాపార అభివృద్ధి కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజ్ తదితరులు హాజరుకాగా అతిథులను హెూటల్ యాజమాన్యం శాలువాలు మెమొంటోలతో సత్కరించారు.

# పండగ సీజన్లో దుకాణాలని కూల్చివేయడం బాధాకరం

మంచిర్యాల ప్రజలకి ఇట్లాంటి వాళ్లు ఎమ్మెల్యే కావడం దురదృష్టకరం
మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల





శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాల పేరిట షాపులు కూల్చివేయడం జరిగింది విషయం తెలుసుకున్న మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మంచిర్యాల మార్కెట్ ఏరియాలోని కూలగొట్టిన దుకాణాలను సందర్శించి, షాపుల యజమానులతో మాట్లాడిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దుకాణాలు కూల్చడాన్ని తీవ్రంగా ఖండించారు, పండగ వేల దుకాణాల్లోకి వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు ఇప్పటికే వ్యాపారులు గిరాకీ లేక ఇబ్బంది పడుతున్నారు, అలాంటి వారిపై ప్రతాపం చూపిస్తున్నారని, దీనిని ప్రజలు, వ్యాపారులు ఆలోచించాలి అని అన్నారు, మంచిర్యాలలో గత కొన్ని రోజులుగా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి ఎవరు ఎదురు మాట్లాడిన తప్పులు కేసులు పెడుతున్నారనీ, ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు, ఇది ప్రజా పాలన ప్రభుత్వం కాదు.. రాష్ట్రంలో, దేశంలో ఎంతోమంది నాయకులను చూసాం కానీ ఇలాంటి వ్యక్తి రావడం, ప్రజలను ఇబ్బందిలకు గురిచేసే మనిషి రావడం చాలా బాధాకరం, అందరూ ఆలోచించాలి అని అన్నారు, అలాగే అధికారులు కూడా రాజకీయ నాయకులు చెప్పిన విధంగా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా పని చేయాలని లేదంటే రానున్న రోజుల్లో ప్రభుత్వాలు శాశ్వతం, కాదు నాయకులు శాశ్వతం కాదు, తర్వాత అధికారులే ఇబ్బంది పడతారని పేర్కొన్నారు

# మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్
అక్టోబర్ 04: మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు పలు చూసనలు చేసిన మిర్యాలగూడ డీఎస్పీ.ట్రాఫిక్ కి ఇబ్బంది కలుగకుండా చూడాలి.అంబులెన్స్ లకు దారి ఇవ్వాలి.ప్రతి ఆటో కు తప్పని సరిగా బీమా చేయించాలి.ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు.అని ఆటో డ్రైవర్లకు సూచించారు

# నిరుపయోగంగా పశువైద్య ఉపకేంద్రం.. పట్టించుకోని అధికారులు...

ప్రజా గొంతుక న్యూస్
గుర్రంపోడు..




మండలంలోని చేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య ఉపకేంద్రం మూతపడింది 10 సంవత్సరాలుగా వైద్య అధికారులు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది గ్రామంలో పశువులకు జబ్బులు వస్తే పట్టించుకునే నాధుడే లేడు ప్రస్తుతం గ్రామాల్లో పశు వులకు వింత వ్యాధులు సోకి చనిపోతున్నాయి అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ఎమ్మెల్యే చొరవ చూపి మూతపడిన పశు వైద్య ఉప కేంద్రాన్ని తెరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# వ్యాపార రంగాలలో యువత ఉన్నత స్థాయికి ఎదగాలి


వాషింగ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




షాద్ నగర్ పట్టణం విజయ్ నగర్ కాలనీలో కంది రాఘవేందర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వీ వాషింగ్ సెంటర్ ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్వీ వాషింగ్ సెంటర్ విజయంతంగా ముందుకు నడవాలని రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు, మాధురి నంద కిషోర్, శ్రీను గౌడ్ నాయకులు రాజేష్ పటేల్, రవి యాదవ్, ఒగ్గు కిషోర్, బిశ్వ రామకృష్ణ, రాఘవేందర్ రెడ్డి, సున్నాల శ్రీను, లింగం యాదవ్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనకు సహాయాన్ని అందించిన సమ్మి గౌడ్
జగన్మాత 9 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్
ప్రజా గొంతుక /కేసముద్రం/ అక్టోబర్/ 4



కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామం లో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై మహిళా సోదరమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్...విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా తొమ్మిది రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కాట్రపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని ఆ తల్లిని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానానికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి,కొండపల్లి రాకేష్ రెడ్డి,బూర కనకయ్య గౌడ్,జల్లేయాకాంబరం, బూర సురేష్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్,శీలం మహేష్,సంతోష్, శ్రావణ్,ప్రకాష్,సుధాకర్, సాయి,వెంకన్న,రాజు, మహిళా మణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్ల వెంకట్ రెడ్డివారికి ఏఐటియుసి బ్యాగును అందజేసిన

ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్ల వెంకట్ రెడ్డివారికి ఏఐటియుసి బ్యాగును అందజేస్తున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షులుకే రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఈ. వి ఏం. వి వి ప్యాట్ ల గోదాం ను తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.
అక్టోబర్ 04.24.



ఈ.వీ.ఏం. వివిపాట్ గోదామును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం., వివిప్యాట్ నిల్వ చేసిన గోదామును శుక్రవారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు మదన్ లాల్ జాదవ్ (ఆమ్ ఆద్మీ పార్టీ), ఆర్.సంతోష్ రెడ్డి (బి. జె. పి), కాసీమ్ అలీ (టీ. డి. పి), ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ బాయి, డిప్యూటీ తహసీల్దార్లు ఎన్.అనీల్, బి. ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రకు భారీ జన సందోహం

వలిగొండ అక్టోబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి



గోపరాజుపల్లి. గ్రామానికి చెందిన. కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి తల్లి సావిత్రమ్మ మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ పార్థివ దేహం పై పుష్పగుచ్చం పెట్టి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్. . మాజీ జెడ్పిటిసి. మొగుళ్ళ శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్తిరెడ్డి యుగంధర్ రెడ్డి. కంకల కిష్టయ్య. పబ్బు ఉపేందర్ బోస్. భీమార్జున్ రెడ్డి. తుమ్మల వెంకటరెడ్డి.కాసుల వెంకన్న. కొండూరు భాస్కర్. పబ్బు వెంకటరమణ. వంగల బిక్షపతి. పిసాటి అంజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# కాట శౌరి మృతి బాధాకరం

బిజెపి రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి
వలిగొండ అక్టోబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని నరసాయగూడెం గ్రామానికి చెందిన కాట శౌరి మృతి చెందడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి. శుక్రవారం పార్థీవ దేహం పై పుష్పగుచ్చం పెట్టి నివాళులర్పించారు ఆ కుటుంబానికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ బిక్షపతి. లింగం నరసింహ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరు పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల ఆందోళన.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



చెన్నూరు పట్టణంలో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనగ కుంట చెరువు మత్తడి కేసులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అత్యంత కీలకమైన వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నేతలను అరెస్టు చేయకుండా ఎలాంటి సంబంధం లేని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులను రిమాండ్ కి పంపించారని ఆరోపిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించినారు బీఆర్ఎస్ నేతలకు పోలీసులకు మధ్య నెలకొన్న ఉద్రిక్తత బీఆర్ఎస్ నాయకులకు స్పృహ కోల్పోయిన కౌన్సిలర్ దోమకొండ అనిల్.నీ హాస్పిటల్ కి తరలించి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లినారు అరెస్ట్ అయిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, మాజీ ఎంపీపీ మంత్రి బాపు,భీమారం మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, సీనియర్ నాయకులు సదబోయిన కృష్ణా, రాజారాం, నాయిని సతీష్, జడ్డల మల్లేష్, అర్రీఫ్, భారతి, కౌన్సిలర్ మహేష్, అనిల్, ఆసంపల్లి సంపత్, విజయ్ రమేష్, జోడు శంకర్, యువ నాయకులు షఫీ, జిలానీ, వీరమల్ల రాము, జైపూర్ మల్లేష్, సురేష్, చిన్ని, తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి లడ్డూ కేసులో సుప్రీం కోర్టు సంచలన తీర్పు..

ప్రజా గొంతుగా న్యూస్ ప్రతినిధి/
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ ఆరోపణలపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఆదేశించింది.సీబీఐ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో దర్యాప్తు జరగాలని స్పష్టం చేసింది. సీబీఐ నుంచి ఇద్దరు అధికారులను,రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు అధికారులు,ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ నుంచి ఒకరితో దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని సూచించింది.కేంద్ర అధికారి పర్యవేక్షణ.టీటీడీ తరపున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుబ్రమణ్య స్వామి కోర్టుకు స్వయంగా తన వాదనలు వినిపించారు. ఇక కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహత వాదనలు వినిపించారు.వైవీ సుబ్బారెడ్డి తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌పై తమకు నమ్మకం ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు. సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవన్నారు. అయితే ఈ అంశంలో కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే బాగుంటుందని తన అభిప్రాయం వెల్లడించారు. ఆధారాలు లేకుండానే లడ్డూ కల్తీపై సీఎం చంద్రబాబు ప్రకటన ఎలా చేశారని ప్రశ్నించారు. వివాదం కోర్టులో ఉండగానే పవన్ కళ్యాణ్ దీని గురించి మాట్లాడిన విషయాన్ని కొర్టు దృష్టికి తీసుకొచ్చారు.నెయ్యి కల్తీపై ఆధారాలు లేకపోయినా కోట్లాది భక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా సీఎం వ్యవహరించారని వ్యాఖ్యానించింది.కల్తీపై వాస్తవాల నిర్ధారణ కోసం సిట్ దర్యాప్తు కొనసాగుతుండగానే మీడియా ముందుకు వెళ్లడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భగవంతుడిని రాజకీయాల్లోకి లాగొద్దని స్పష్టం చేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు బాధ్యతగా ఉండాలని,

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ దాసగానీ సుమ,జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలను గౌరవించి పాశ్చాత్య పద్ధతులను పాటించాలని కోరారు.బతుకమ్మ మహిళలు జరుపుకునే పండుగ అని అన్నారు.ప్రస్తుతం అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలపై అఘాయిత్యాలు లైగింక దాడులు ఎక్కువ అయ్యాయని,విద్యార్థినులపై కొందరు కామాంధులు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొమురవెల్లి లో మరియు జనగామ లో జరిగిన సంఘటన చాలా బాధకరం అని అన్నారు.వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా మంత్రి కొండ సురేఖ హీరోయిన్ సమంత పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదు...గౌరవప్రదమైన పదవిలో మహిళా మంత్రిగా ఉండి ఇంకో మహిళ పైన అసభ్యకరమైన వాక్యలు చేయటం సరికాదని వ్యక్తం చేశారు.తన రాజకీయ లబ్ధి కోసం వారి యొక్క వ్యక్తిగత విషయాలను లాగడం సరికాదని, తెలియజేశారు.రాష్ట్రంలో విద్యార్థులు ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆడపిల్లలపై రోజూ అత్యాచారాలు పెరుగుతున్నాయి.వాటి గురించి మాట్లాడకుండా హీరోయిన్ల వ్యక్తిగత అంశాలను తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు లవ కుమార్,రమేష్,ఆర్య,మురళి మానస,ధన్వంతి,సురేఖ,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# దేవాపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన రామగుండం సిపి ఎం శ్రీనివాసులు ఐపీఎస్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




బెల్లంపల్లి సబ్ డివిజన్ మందమర్రి సర్కిల్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ నలోని సిసిసి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల , ఫ్యాక్టరీల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్య లు, లా ఆర్డర్ సమస్యలు, క్రైమ్ నియంత్రణ చర్యలు, సిసి కెమెరాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి గ్రామం లో ఒక ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలు, యువత తో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి ఏదైనా సమాచారం వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్ళాలి అని సూచించారు. యువత భవిష్యత్తు కోసం ఉద్యోగాలకోసం ప్రయత్నం చేసేవారికి పోలీస్ తరుపున ఎప్పుడు అండగా ఉండాలి అన్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి సిపి శ్రీనివాసులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఎస్ఐ ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు

# మార్నింగ్ వాక్ లో జనగామ ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



మార్నింగ్ వాక్ లో భాగంగా పట్టణ కేంద్రంలోని బతుకమ్మ కుంట లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వాకింగ్ చేస్తూ ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ అధికారులతో మాట్లాడడం జరిగింది.రాబోయే బతుకమ్మ మరియు దసరా పండుగ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 29వ వార్డు కౌన్సిలర్ దయాకర్,జనగామ పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ రెడ్డి, కౌన్సిలర్ వాంకుడోతు అనిత,బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా,కౌన్సిలర్ గుర్రం నాగరాజు,తిప్పారపు విజయ్,బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్,మున్సిపల్ కమిషనర్ మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్,కేటీఆర్ ల పై విమర్శలు మానుకోవాలి...


బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట
అక్టోబర్ 04



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కేసీఆర్ పై చేసిన వాక్యాలను ఖండిస్తూ బేషరతుగా మంత్రి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ,మాజీ సర్పంచ్ ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఖబర్దార్ కొండ సురేఖ దసరా పండుగకు బతుకమ్మ చీరలు ఏమైనవి హైడ్రా పై ప్రజలను డైవర్ట్ చేయడానికి ఈ డ్రామాలునీకు రాజకీయ బిక్ష పెట్టి ఎమ్మెల్యే కూడా గెలవని నిన్ను ఎమ్మెల్యేను చేసిందే కేసీఆర్ అని శాయంపేటకు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయి శాయంపేటకు చేసింది ఏమీ లేదు ఉన్న నియోజకవర్గాన్ని పోగొట్టినవ్ బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై విమర్శలు చేయడం సిగ్గుచేటని బతికే ఉన్నాడా అని అనడం ఎంతవరకు సమంజసం ఆత్మ విమర్శ చేసుకోవాలని రాజకీయ బిక్ష పెట్టిందే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని బిఆర్ఎస్ నుండి 2014 లా ఎమ్మెల్యే గా గెలిపించింది కేసీఆర్ గుర్తు చేశారు లేకపోతే ఎప్పుడో రాజకీయ సన్యాసం తీసుకుని ఉండేదని ఎద్దేవా చేశారులు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలు ఇస్తే ఇప్పుడు మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు ముందు ప్రజలకు బతుకమ్మ చీరలు పంచాలని తెలిపారు రాజకీయంగా తొలిసారి మా శాయంపేట మండలం నుండి ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచి మండలానికి చేసింది ఏమీ లేదని ఉన్న నియోజకవర్గాన్ని కూడా భూపాలపల్లిలో కలిపిందని మండిపడ్డారు దమ్ముంటే ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి చేయాలని కెసిఆర్ కేటీఆర్ పై విమర్శలు మానుకోవాలని డిమాండ్ చేశారు ఇంకోసారి ఇలాంటి విమర్శలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గాజె రాజేందర్ మండల నాయకులు కుతాటి రమేష్ నమిత బాజీ అశోక్ మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల వీరయ్య యూత్ జిల్లా నాయకులు అరికిల్ల వెంకట్ నాయకులు దూదిపాల రాజిరెడ్డి మారపల్లి క్రాంతి (లడ్డు) తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ బాధితుడికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేసిన అంకం బాలకిషన్...

మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత..
ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.
ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. అక్టోబర్. 04.24



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న రాజేష్ కు అత్యవసరంగా బి పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి ప్లేట్ లెట్స్ ను కెబిఎస్ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం అత్యవసర పరిస్థితులు ఉన్న వారికి కావలసిన ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్న రక్తదాత బాలకిషన్ ఐవి ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని తోటి వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదానం చేయడానికి రక్తదాతలు ముందుకు రావాలన్నారు సకాలంలో రక్తాన్ని అందజేయకపోతే ప్రాణాలు పోయే పరిస్థితులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్,నిర్వాహకులు జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# పి సి సి. అధ్యక్షులుకు ఘన స్వాగతం పలికిన వడ్డే పల్లి సుభాష్ రెడ్డి.

ప్రజా గొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. అక్టోబర్ 04.24.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికిన ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులై మొదటిసారిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అన్న గారికి ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో గాంధారీ %ఴ%- రోడ్ వద్ద పెద్ద ఎత్తున ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల అన్ని మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలకడం జరిగింది

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు. ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతని ప్రతిష్టాపించి ఘనంగా పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వచ్చి పూజలు చేశారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం ఆర్య వైశ్యా సంఘం అధ్యక్షులు కామ్ శెట్టి చంద్రశేఖర్ గుప్తా మరియు మంచి కంటి భాస్కర్ గుప్త సోమార సత్తయ్య గుప్తా వైస్ చైర్మన్ బత్తల శ్రీశైలం దాచేపల్లి శ్రీనివాస్ నాంపల్లి శ్రీనివాస్ బొబ్బిళ్ళ మురళి తడకమల శ్రీనివాస్ ఉప్పల కృష్ణ మరియు విగ్రహ దాత కాంసెట్టి వెంకటేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లల నిబంధన తీసివేయడం మంచి నిర్ణయం

/తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షినియమని ఆయన అన్నారు.ఇంతకుముందు ఎన్నికలలో పోటీ చేయడానికి ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు పోటీ చేసే అవకాశం ఉండేది కాదు,ఈ సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒక మంచి అవకాశం కల్పించారు ఎందరు పిల్లలు ఉన్న ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించడం హర్షనీయమని ఆయన అన్నారు ఇంతకుముందు ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండేది కాదు. చదువు ఉండి, రాజకీయ పరిజ్ఞానం ఉండి, ప్రజలలో మంచి గుర్తింపు ఉండి, అన్నీ ఉన్నాకాని పోటీ చేసే అవకాశం ఉండేది కాదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందరు పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఆయన అన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

అనుమతులకు మించి ఇంటి నిర్మాణాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మండల పంచాయతీ అధికారి,స్థానిక పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన చౌరస్తాలలో వివిధ వ్యాపారాలు చేస్తున్న యాజమాన్యంతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని అన్నారు.ముఖ్యంగా గ్రామ పంచాయతీలో పలు అక్రమ నిర్మాణాలను,హెూటలను,స్వీట్ హౌస్ లను ప్రత్యేకంగా తనిఖీ చేసి,పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు.ఒకవేళ పరిశుభ్రత పాటించని యెడల వారి పైన చట్టరీత్యామైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా గ్రామంలో అనుమతులకు మించి అక్రమ కట్టడాలు నిర్మించిన వారికి నోటీసులు ఇచ్చామని అన్నారు.గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు నిర్మిస్తే ఎంతటి వారైనా సహించకుండా చట్టరీత్యామైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా హెూటల్స్ లో పరిశుభ్రమైన భోజనం అందించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో కారోబార్ వెంకటయ్య,బిల్ కలెక్టర్ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత ఉపాధి రంగంలో రాణించాలి

డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేట్ వివేకానంద ప్రధాన చౌరస్తా పాంబండ రోడ్డు మార్గంలో గోవర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ తుల్జ భవాని చికెన్ మార్కెట్ సెంటర్ నూతన షాపును డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు. కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలని కొనియాడారు.తర్వాత గోవర్ధన్ నూతన షాప్ ఓపెనింగ్ కు వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి తాలుక సేవలాల్ సేన అధ్యక్షులు భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి ఆనందం,గోవింద్,వినోద్,లాలు,శ్రీను,గోపాల్,భారత్,వడ్త్య శంకర్, తాండ యువకులు,మహిళలు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎన్నారై మండల విశ్వనాథం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుపల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మండల విశ్వనాథం ( ఎన్నారై ) అండగా నిలిచారు. కరోనా లో ధనలక్ష్మి భర్త ఉడుగు కృష్ణ చనిపోయాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న భర్త చనిపోవడంతో ధనలక్ష్మి కుటుంబ పోషణ, కూతురు చదువు ఇబ్బందిగా మారింది. సొంత గ్రామానికి చెందిన ధనలక్ష్మి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్న విశ్వనాథము ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శుక్రవారం విశ్వనాథం పంపించిన 20 వేల రూపాయల నగదును విశ్వనాథం ట్రస్ట్ సభ్యులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ధనలక్ష్మి కూతురు చదువుకు తన వంతు సహకారం అందిస్తానని విశ్వనాథం తెలిపారు. ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబానికి చేయూత అందిస్తానని విశ్వనాథం పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందించిన విశ్వనాథంను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వలికి దిలీప్. బట్ట పోతు వినోద్.సాతిరి విశ్వచందర్. అనుమాండ్ల ముఖేష్. తూర్పునూరు గిరి. సాతిరి రాజు సుంకరి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లాలో 31 కొత్త పోలింగ్

# కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం

జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి  వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



వనపర్తి జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 లో భాగంగా శుక్రవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో పెరుగుతున్న ఓటర్ల దృష్ట్యా, ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రం ఓటరు ఇంటి నుండి 2 కిలోమీటర్లకు ఎక్కువ దూరం ఉన్న వాటిని పరిశీలించి 31 కొత్త పోలింగ్ కేంద్రాలు, 6 లోకేషన్ మార్పులు, కొన్ని పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ఇందులో వనపర్తి నియోజకవర్గంలో 20 కొత్త పోలింగ్ కేంద్రాలు, దేవరకద్ర లో 4, మక్తల్ నియోజకవర్గంలో 1, కొల్లాపూర్ నియోజక వర్గంలో 6 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాలు, స్థల మార్పు పై గూగుల్ ఎర్త్ చిత్ర పటం ద్వారా చూపించారు. ఏమైనా అభ్యంతరాలు, మార్పు చేర్పులు ఉంటే చెప్పాలని రాజకీయ పార్టీల ఆమోదంతో ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు తెలియజేశారు.  స్పందించిన పార్టీల ప్రతినిధులు స్థానికంగా కొన్ని పోలింగ్ కేంద్రాల మార్పుకు సిఫారసు చేశారు. టీచర్స్ కాలని, ఆర్టీసీ కాలని లో కొంత మంది ఓటర్లకు దూరం అవుందని, దూరం అవుతున్న వారికి సమీప పోలింగ్ కేంద్రానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ మార్పు పై పరిశీలిస్తానని తెలిపారు.జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అవుతున్న యువత పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.  కొత్త ఓటర్ల దరఖాస్తులు, తొలగించాల్సిన ఓటర్ల దరఖాస్తులు, మార్పు చేర్పుల దరఖాస్తు వివరాలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల కై రూపొందించిన తుది ఓటరు జాబితా ఇప్పటికే ప్రచురించి అన్ని గ్రామ పంచాయతీల్లో, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఉంచడం జరిగిందన్నారు.  ముసాయిదా ఓటరు జాబితాలో వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరించి తుది జాబితా ప్రకటించడం జరిగిందన్నారు.  గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ప్రతిని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీవో పద్మావతి, ఈ సెక్షన్ సూపరిండెంట్ కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వెనాచారి, బి.ఆర్.ఎస్ సయ్యద్ జమీల్ , బిజెపి నుండి కుమార స్వామి, యం. ఐ.యం నుండి రహీం, సి.పి.యం. నుండి యం.డి. జబ్బార్, డి టి లు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఉత్సవాలకు 40 వేల

# విలువగల సౌండ్ బాక్స్ ల బహుకరణ

ప్రజా గొంతుక ప్రతినిధి :
శాయంపేట అక్టోబర్ 04



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని తహరాపూర్ గ్రామంలోయువ చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు,యువత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని తహరాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుక్కల భిక్షపతి అన్నారు. గ్రామంలో దుర్గామాత ఉత్సవాలను ప్రతి ఏటా యువ చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. కాగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ భిక్షపతి తన వంతుగా  యువ చైతన్య గ్రూప్ కు 40 వేల విలువగల ఆమ్ప్లియర్ సౌండ్ బాక్సులను బహుకరించారు ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ గ్రామంలోని  ప్రజలందరినీ దుర్గమ్మ చల్లగా చూడాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్న రాజేందర్,పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య, మాజీ ఎంపీటీసీ నిమ్మల రమేష్,పున్నం పురుషోత్తం రెడ్డి ,పూజారి కొమురయ్య, బండారి పైడి, చందనాల సునీల్, రావుల శ్రీనివాస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేకుండా సజావుగా కుటుంబ వివరాలు

# సేకరించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు కింద ఎటువంటి పొరపాట్లు లేకుండా కుటుంబ వివరాలను సజావుగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష  తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణం 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. గుప్తా హాస్పిటల్ రోడ్, సంతోషిమాత దేవాలయం ఎదురుగా 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ద్వారా కుటుంబాల నుంచి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో కుటుంబం దగ్గర నుంచి సేకరించాలని, 24వ వార్డులో ఏ కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరి వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే పనులు అక్టోబర్ 8 లోపు పూర్తి చేయాలని, వార్డులో ఉన్న కుటుంబాల సంఖ్య ఆధారంగా ప్రతిరోజు ఎన్ని కుటుంబాలను కవర్ చేయాలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని బృందాలు పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో  మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక అక్టోబర్ 4 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి





అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరియు పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు సులభతరంగా అందించేందుకు అన్ని పథకాలు ఒకే కార్డ్ మీద అందించాలానే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా శుక్రవారం నాడు పైలట్ ప్రాజెక్ట్ గా మండల పరిధిలో అల్లిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబందిత అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.గ్రామస్తులకు పూర్తి అవగాహన కలిగించి వారి నుంచి వివరాలు సేకరిస్తూ డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు,స్థానిక నాయకులు,స్థానిక అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రజా గొంతుక న్యూస్  గండీడ్ అక్టోబర్ 4







కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ గత ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హారు గ్యారంటీలు పథకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని గండీడ్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గండీడ్ మండలంలోని. గోవింద్ పల్లి, జానంపల్లి, రంగారెడ్డిపల్లి, సల్కర్ పెట్, రెడ్డిపల్లి గ్రామాలలో , ఎంపీడీవో, ఎమ్మార్వో, గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి మరియు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం మంజూరు పత్రాలు లబ్ధిదారులకు గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో దేవన్న, తాసిల్దార్ నాగలక్ష్మి, ఆర్ ఐ యాసీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, గండీడ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్, కొమిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సల్కర్ పెట్ ఉషన్న, రఘురాం రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీవాసవికన్యకాపరమేశ్వరిమాతానుమహా

# లక్ష్మి దేవిగాఅలంకరణ....

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ జిల్లారిపోర్టర్
జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలం, శాంతినగర్, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవాలయంనందుదేవీనవరాత్రుల్లో భాగంగా పట్టణ ఆర్యవైశ్యసంఘంఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళలు(రెండవరోజు) అమ్మవారిని,మహాలక్ష్మిదేవిగాఅలంకరించడంజరిగినది. ప్రాతః కాలం నుంచిఅమ్మవారికి, ఆర్యవైశ్యమహిళల ఆధ్వర్యంలోఅభిషేకాలు,కుంకుమార్చనలు,హెూమాలు జరిగాయి.

ఆర్యవైశ్యమహిళలందరూ(50)లక్షలరూపాయలతోకొత్తనోట్లతోఅమ్మవారినిఘనంగాఅలంకరించడం జరిగింది.సాయంత్రంసమయంలో మహిళలందరూ పెద్ద సంఖ్యలోవచ్చిఅమ్మవారినిదర్శనంచేసుకోవడంజరిగింది.పూజానంతరంభక్తులకుతీర్థప్రసాద వితరణలు కూడాఆర్యవైశ్యసంఘం వాళ్లు ఘనంగాఏర్పాటు చేయడం జరిగింది.పై కార్యక్రమాలు అన్నీ కూడాఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు రావూరి సురేష్కుమార్ఆధ్వర్యంలో జరిగాయి.

# విధులను బహిష్కరించిన న్యాయ వాదులు...


ప్రజా గొంతుక కరీంనగర్ ప్రతినిధి :



నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఖలీమ్ పై సైదాబాద్ ఎస్ ఐ , కానిస్టేబుల్ దాడిని ఖండిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ హైదరాబాద్ వారి పిలుపు మేరకు తమ విధులను శుక్రవారము బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతు న్యాయ వాదులను లక్ష్యం గా చేసుకొని పోలీసులు దాడి చేస్తున్నారని,  న్యాయ వాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సెక్రటరీ భీమా సాయెబ్ , మేంబర్ బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ గుప్త, నరేష్, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, కొలకాని భూమయ్య, కె చంద్రమౌళి, కొత్త నరసింహ రెడ్డి, ఎస్ శ్రీధర్ రావు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పేరుక శ్రీనివాస్, తిరుపతి, పటేల్, శ్రీనివాస్,  సింగ్, భార్గవ్, స్వామీ, సుధాకర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# డ్రైవర్స్ గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి శిక్షణ...





పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో, అధికారుల వద్ద డ్రైవింగ్ విధులు, జనరల్ డ్యూటీ, బీడీ టీమ్, పిఎస్ఓ విధులు నిర్వహిస్తున్న 200 మంది సిబ్బందికి బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో డ్రైవర్స్ కి శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం కి రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ .,(ఐజి) ముఖ్య అతిథిగా వచ్చి డ్రైవర్స్ కి పలు సూచనలు, సలహాలు, జాగ్రత్తలు తెలపడం జరిగింది. మరియు డ్రైవర్స్ కి ప్రశంస పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.,ఆరోగ్యం పై వ్యక్తిగత శ్రద్ధ వహించాలి వాకింగ్, యోగ వంటివి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, పిల్లలను బాగా చదివించాలని చాలా మంది పోలీస్ అధికారుల, సిబ్బంది పిల్లలు ఉన్నత స్థాయిలో అధికారులాగా ఉన్నారు మీ పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండేలా దిశనిర్దేశం చేయాలన్నారు.డ్రైవర్ లు విశ్రాంతి సమయంలో విశ్రాంతి తీసుకోకుండా అనవసరంగా సమయం వృధా చేసుకొని వాహనం నడుపు సమయం లో ఇబ్బందిగా వాహనం నడపకూడదు.డ్రైవర్స్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ చూడాలన్నారు. ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుంది అన్నారు. కాబట్టి ఒక చిన్న నిర్లక్ష్యపు కారణం వలన ప్రమాదం సంభవించి వారి కుటుంబ భవిష్యత్తు రోడ్డు పాలవడం జరుగుతుందన్నారు.వాహనంలో కూర్చొని ప్రయాణించునపుడు అలర్టుగా వుండి, పరిసరములు నిశితముగా గమనిస్తూ ముందుకు వెళ్ళవలెను.ఏలాంటి ఆనందమైన విషయం ఐనా, సంతోకరమైన విషయం ఐనా, బాధ కరమైన లేదా ఎలాంటి సమస్య ఉన్న వాహనం ఎక్కేవరకే ఉంచాలి. ఒక్కసారి డ్రైవింగ్ సీట్ లో కూర్చున్నాక పూర్తి స్థాయిలో దృష్టి డ్రైవింగ్ పైనే ఉండాలి లేకపోతే ఏదో ఆలోచనలో ఉండి వాహనం ప్రమాదానికి గురై అవకాశం ఎక్కువ వాహనం నడిపేసమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడటం, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించటం చేయరాదు. వాహనం ని ఇష్టనుసారంగా ఆపి, నిర్లక్ష్యంగా కూర్చొని పరిస్థితులు, పరిసరాలు గమనించకుండా,సెల్ ఫోన్ చూడటం లో కాని, పేపర్ చదవడం లో గాని నిమగ్నం కాకూడదు.సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి అదే విధంగా అధికారులకు కూడా తప్పనిసరిగా పెట్టుకునే విధంగా చెప్పాలి.అందరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. ప్రజలకు పోలీసులు ఆదర్శంగా ఉండాలి.ట్రాఫిక్ రూల్స్ పాటించకుండ పోలీస్ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ఏదైనా ఆరోగ్య,కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు అధికారులకు తెలియ చేయాలి మీ స్థానంలో వేరొక డ్రైవర్ ని పంపడం జరుగుతుంది. చెప్పకుండా డ్రైవింగ్ కష్టపడుతూ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు , బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, ఆర్ఐ ఎం.టి.ఓ సంపత్,ఆర్ఐ వామన మూర్తి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

పేటలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులసంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం ప్రారంభం
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఎంతోమంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఎం.డేవిడ్ కుమార్, కుంట్ల ధర్మార్జున్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డిలు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ కాంప్లెక్స్లో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయాన్ని మాజీ బ్యాంకు ఉద్యోగి నీలా శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. ఉద్యమ సమయంలో ఏ చెట్టు కింద ఉండి పిలుపునిచ్చినా ఉద్యమకారులంతా ఒక్కటై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. చత్తీస్ ఘడ్, జార?ండ్ రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్తో పాటు ఉచిత కార్పోరేట్ వైద్యం, ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన 1400ల మంది అమరవీరుల కుటుంబాలకు రూ 20లక్షల చొప్పున ఎక్స్గ్రేషియాను చెల్లించి భరోసా కల్పించాలన్నారు. మలిదశ ఉద్యమకారులు ఐక్యంగా ఉండి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్ళి పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడి సైదులు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె.యూసుఫ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోరి శైలేందర్, జిల్లా అధ్యక్షులు కొండేటి సుధాకర్, జిల్లా కార్యదర్శి అమ్మనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.సయ్యద్, జిల్లా కోశాధికారి కట్టోజు గోపి, తెలంగాణ ఉద్యమకారులు జగిని దయానంద్, కుసుమ సిద్దారెడ్డి, కోతి మాధవి, మధుసూదన్రెడ్డి, దయాకర్, మాతంగి విజయ్, బారీఖాన్, ఉపేందర్, మారోజు బొక్కన్న, నగేష్, రామకృష్ణ, నెమ్మాది వీరబాబు తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులు ఐ ఎన్ టి యు సి సంఘంలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్



మిషన్ భగీరథ కార్మికులు ఐ ఎన్ టి యు సి సంఘంలో జాయిన్ కావడం జరిగింది. తొలి కొండ కృష్ణారావు, కారుమంచి శ్రీను, కారుమంచి వెంకటేష్ మొదలగు కార్మికులు జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం అధ్యక్షులు గాలి దుర్గారావు జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ చిరునవ్వుల మాజీ సర్పంచ్ కొనకారపు రవి చేబ్రోలు వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐ ఎన్ టీ యూ సి మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు జిల్లా అధ్యక్షులు వేల్పుల అనంతరాములు, ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ సహాయ కార్యదర్శి కోపూరి నాగేశ్వరరావు కంచపోగు ఉపేందర్ కారుమంచి ప్రసాద్ తొలికొండ శ్రీను, మొదలగు కార్మిక సోదరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ కు ఆడిట్ ఫాం నమోదు చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అధికంగా సి సెక్షన్ చేస్తున్న ఆసుపత్రుల తనిఖీ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలో జరిగే ప్రతి సి- సెక్షన్ ప్రసవానికి సంబంధించి ఆడిట్ ఫాం నమోదు చేయాలని, సి- సెక్షన్ ఆపరేషన్ నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సి- సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో 90 శాతం సి- సెక్షన్ ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిని 60 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో 70 శాతం కంటే తక్కువ సి- సెక్షన్ ప్రసవాలు జరుగుతుండగా, మరికొన్ని ఆస్పత్రులలో 100 శాతం అవుతున్నాయని, సి- సెక్షన్ ఆపరేషన్ రేట్లు తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి-సెక్షన్ ఆపరేషన్ సంబంధించి కేసు వివరాలను ఆడిట్ ఫామ్ నింపాలని అన్నారు. అధికంగా సి- సెక్షన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేసి సి- సెక్షన్ ఆపరేషన్ ఆడిట్ చేస్తాయని అన్నారు. సి- సెక్షన్ ద్వారా ప్రసవాలు చేసే సమయంలో తగిన ప్రోటోకాల్ పాటించాలని, ప్రోటోకాల్ ప్రకారం ఫోటోగ్రఫీ ఇతర స్టెప్స్ ను రికార్డ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అనవసరపు సి- సెక్షన్ ఆపరేషన్ జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో వీల్లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గర్భిణీ మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవం జరిగేందుకు పాటించాల్సిన పద్ధతుల పై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అంతకుముందు అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేమియా నివారణకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు , ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

# దుర్గా మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

ప్రత్యేక పూజలు నిర్వహించిన25వ వార్డ్ ఇంఛార్జీ కోడి శివ యాదవ్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని25వ వార్డులో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. రెండో రోజు దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిందని తెలిపారు. దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ వెంకన్న, శ్రీను, గౌతం, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోపొద్దు తిరుగుడు విత్తన చిరు సంచులు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



"జాతీయఆహార భద్రత పథకం – నూనె గింజలు" – కింద పెద్దపల్లి జిల్లాకు 2 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు తిలిహన్ టెక్ సున్స్ 1విత్తన చిరు సంచులు కేటాయించబడ్డాయి. ఒక్కో సంచి 2 కిలోలు – ఒక రైతుకు ఒక సంచి మాత్రమే పరిమితి. జిల్లాకు కేటాయించబడిన 2 క్వింటాళ్లలో 50 కిలోలు అనగా 25 సంచిలు కమాన్ పూర్ మండలానికి మిగిలిన 150 కిలోలు అనగా 75 సంచులు ఓదెల మండలానికి కేటాయించబడ్డాయి, కమాన్ పూర్ మండలంలోని గుండరం రైతు వేదిక నందు మరియు ఓదెల మండలం లోని ఓదెల రైతు వేదిక నందు అందుబాటులో ఉంటాయి. కావాల్సిన రైతులు సంబంధిత వ్యవసాయఅధికారిని లేదా వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గానీ తమ ఆధార్ కార్డ్ మరియు పట్టా పాస్ పుస్తకం తో సంప్రదించగలరని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఆయిల్ పామ్ సాగు పై అవగాహన నిర్వహించిన వ్యవసాయ అధికారి భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలన్నారు.రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగుకు మొక్కకు 20 రూపాయల చొప్పున ఎకరాకు 57 మొక్కలు అవసరం అవుతాయి అన్నారు. మొక్క పూర్తి ధర 220 రూపాయలు, ఒక మొక్క కి రైతు ధర 20 రూపాయలు డిడి కట్టాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలు కూడా వేసి అదనపు ఆదాయం పొందవచ్చు అని తెలియజేశారు.కంపెనీ నాలుగు సంవత్సరాల వరకు ఎకరాకు సంవత్సరానికి 4200 చొప్పున మెయింటెనెన్స్ క్రింద డబ్బులు రైతుకు వస్తాయి అన్నారు.ఆయిల్ పామ్ తోటలో డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించి సంబంధిత కంపెనీ పూర్తి బాధ్యతలు తీసుకుంటుంది,రైతు సోదరులు కేవలం మొక్కకు 20 రూపాయల చొప్పున డిడి కట్టాలన్నారు. భవిష్యత్తులో ఆయిల్ డిమాండ్ దృష్ట్యా ఆయిల్ ఫాం సాగు చేసినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుంది అన్నారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణ కొరకు మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, కంపెనీ ప్రతినిధి అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5 వరకు డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



డీఎస్సీ పరీక్షలు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలోనే ఎం.ఆర్.సి కేంద్రంలో డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో 93 పోస్టులకు గాను 1:3 రేషియో క్రింద ఎంపిక చేసిన 202 డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 6 కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, పెద్దపల్లి జిల్లా పరిధిలో 202 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని , ఇప్పటి 177 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మిగిలిన 25 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అక్టోబర్ 5 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న అవార్డు గ్రహీత వెన్న ఈశ్వరప్ప జయంతివేడుకలు

ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహన్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో డాక్టరెట్ సేవారత్న అవార్డు గ్రహీత,బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి డా"వెన్న ఈశ్వరప్ప జన్మదినాన్ని పురస్కరించుకొని కుల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్,ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహన్ పూవుల మాల,శాలువాతో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.సేవా మార్గంలో మీకు మరెవ్వరు సరిలేరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల మండల ప్రధాన కార్యదర్శి తిరుమలాపూర్ గుండుమల్ల పెద్ద నర్సిములు, తదితరులు ఉన్నారు.

# ఓదెల ప్రజలకు త్వరలో కోర్టు సేవలు ఆర్డీవో గంగయ్య

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**





ఓదెల మండల కేంద్రానికి న్యాయస్థానం మంజూరు కావడంతో కోర్టు నిర్వహించే భవనాన్ని పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా భవన సముదాయాన్ని పార్కింగ్ స్థలాన్ని దాని యొక్క స్థితిగతులను పరిశీలన చేశారు. అనంతరం ఓదెలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గంగయ్య మాట్లాడుతూ.. కాల్వ శ్రీరాంపూర్ ,ఓదెల మండలాల ప్రజలకు త్వరలోనే న్యాయ సేవలు అందుతాయని.రెండు మండలాకు సుల్తానాబాద్ , పెద్దపల్లి కోర్టులు చాలా దూరం ఉండడం వల్ల న్యాయం కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఓదెల మండలానికి న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ఇక్కడ కోర్టు ఏర్పాటు కోసం అవసరమైన భవనాలను పరిశీలన చేయడం వాటిని పై అధికారులకు పంపించడం జరుగుతుందని త్వరలోనే రెండు మండలాల ప్రజలకు కోర్టు సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజనను సద్వినియోగం చేసుకోవాలి

బుల్లి తెర నటులు లోహిత్ కుమార్,వీణ పొన్నప్ప,హీరో వెంకట్
సోలార్ సిస్టమ్ ఎంతో ఉపయోగకరం
సూర్యాపేట శివ సాయి మార్కెటింగ్ ఎండీ బుద్దా శ్రీనివాస్ గుప్తా



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సోలార్ సిస్టంను 300యూనిట్స్ ఆపై వినియోగించే ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బుల్లితెర నటులు లోహిత్ కుమార్,వీణ పొన్నప్ప,హీరో వెంకట్ కోరారు. సౌర శక్తిని ఉపయోగించి మీ ఇంటిపై సోలార్ ప్యానల్స్ నెలకొల్పడం ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా ప్రతి ఇంటికి 78 వేల రూపాయల సబ్సిడీని పొందవచ్చునని తెలిపారు. ప్రజలు అనేక రకాలుగా విద్యుత్తును ఉపయోగించుకుంటున్నారని,కానీ అంతే భారీ స్థాయిలో విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు ప్రభుత్వాలకు కష్టతరంగా ఉన్నది,కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ ను పెట్టుకొని దేశ భవిష్యత్తుకు సహకరించవలసిందిగా మా వంతు మేము సహకరిస్తున్నామని,సూర్యాపేటకు చెందిన శివ సాయి మార్కెటింగ్ వారు చక్కటి ప్యానల్స్ ని 30 సంవత్సరాల వారంటీతో అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి చక్కటి నాణ్యమైన సోలార్ సిస్టం ని అందించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుల్లితెర నటులు లోహిత్ కుమార్,బుల్లితెర నటి వీణ పొన్నప్ప,హీరో వెంకట్,శివ సాయి మార్కెటింగ్ కంపెనీ ఎం.డి బుద్ధా.శ్రీనివాస్ గుప్తా,బైరు రమేష్,ఏ,భాస్కర్ రెడ్డి,హైకోర్టు అడ్వకేట్ అల్లం నాగరాజు,గోవింద్ రెడ్డి , గెల్లి.రాంప్రసాద్,తౌణుకునూరి.సంతోష్, జి.శ్రీనివాస్,జి.రమేష్, నటీనటులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా చేయాలి

/ తీగుళ్ల బాలరాజు ఆర్టిఐ మండలం ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా చేయాలని ఆర్టిఐ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలరాజు అన్నారు. చిరు వ్యాపారులు, మెకానిక్ షాపు, వివిధ వ్యాపారులు వారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అన్నారు. రాకపోకలకు ప్రజలకు ఇబ్బందిగా మారిందని షాపుల వాళు ,,వెహికల్స్ వెళ్లే విధంగా మున్సిపాలిటీ కాంట్రాక్టు వారు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# దామెరలో వేద సీడ్స్ చంద్ర గోల్డ్ పత్తి రైతు క్షేత్ర ప్రదర్శన

పాల్గొన్న కంపెనీ జనరల్ మేనేజర్ జి.మనోహర్ రెడ్డి,రీజినల్ మేనేజర్ జి.నర్సింగరావు
ప్రజా గొంతుక ప్రతినిధి/దామెర రూరల్:




వరంగల్ జిల్లా దామెర మండలంలోని లో వేద సీడ్స్ చంద్ర గోల్డ్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శనను రైతు మెరుగు శ్రీనివాస్పంట చేనులో శుక్రవారం నిర్వహించారు.రైతులు వేద సీడ్స్ వారి చంద్ర గోల్డ్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన లో 620 కు పైగారైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు కంపెనీ రీజినల్ మేనేజర్ జి.నర్సింగరావు పలు సూచనలు చేశారు.చంద్ర గోల్డ్ ప్రత్తి వెరైటీ అన్ని రకాల చీడపీడలను గులాబీ రంగు పురుగుల్ని తట్టుకొని కాయ సైజు లావుగా ఉండి ప్రత్తి తీయటం కూలీలకు చాలాసులువుగా ఉంటుందన్నారు.చెట్టుకి 90నుండి 110 కాయలవరకు వస్తూ,ప్రత్తి ఎకరానికి సుమారు 14 నుండి 19 క్వింటాల్ల దిగుబడి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ జనరల్ మేనేజర్ జి.మనోహర్ రెడ్డి,డిస్ట్రిబ్యూటర్ కిసాన్ సీడ్స్ సత్యనారాయణ రెడ్డి,న్యూ సందీప్ ఎంటర్ ప్రైజెస్ వై.సూర్య నారాయణ,రాజశ్రీ ఏజెన్సీస్ రాజు,కంపెనీ ప్రతినిధులు పి.లింగమూర్తి,ఉపేందర్, భద్రయ్య,అజయ్,పిడిఒ రమేష్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# పార్థివ దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్ 04:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా.నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి రాములు అనారోగ్యంతో బాధపడుతూ,నిన్న సాయంత్రం 5-00 గంటలకు మరణించడం జరిగింది.వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన,కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, వారితో పాటు యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు రాజేందర్ రెడ్డి, డాక్టర్ మాలే సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,నకిరేకంటి లక్ష్మయ్య, కాటే పెల్లి అశోక్, నకిరేకంటి జానయ్య, వడ్డీగోని కృష్ణయ్య, కోటయ్య, చెరుపల్లి శేఖర్,నకిరేకంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావాలు ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి

మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ దేవీ నవరాత్రి ఉత్సవాలకు 5000 రూపాయలు గ్రామ పెద్దలకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్న దేవి నవరాత్రి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్రెడ్డి,జంగం మల్లయ్య,మాజీ ఎంపిటిసి ఆనందు,మందుల శంకర్,కిష్టయ్య,మల్లయ్య,రఘు, మధు,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక అక్టోబర్ 4 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి





అశ్వరావుపేట నియోజకవర్గ ములకలపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరియు పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు సులభతరంగా అందించేందుకు అన్ని పథకాలు ఒకే కార్డ్ మీద అందించాలానే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అందులో భాగంగా శుక్రవారం నాడు పైలట్ ప్రాజెక్ట్ గా మండల పరిధిలో ముత్యలంపాడు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.గ్రామస్తులకు పూర్తి అవగాహన కలిగించి వారి నుంచి వివరాలు సేకరిస్తూ డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు.అలాగే అకస్మాత్తుగా ఏకలవ్య పాఠశాలను ఎమ్మెల్యే జారే అది నారాయణ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ మరియు ముఖ్యనాయకులు,స్థానిక నాయకులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు చేప పిల్లల్ని పంపిణీ చేసిన మంత్రి సీతక్క మత్స్య కార్మికులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 4: ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి జిల్లా ప్రాంతం ఎంతగానో ఉపయోగ పడుతుందని, మత్స్యకారుల ను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవ డంలో గత ప్రభుత్వం విఫల మైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. శుక్రవారం ములుగు మండలం, జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్య క్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్ లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ రోజు 18.700 (80-100 ఎం .ఎం సైజ్ ) చేప పిల్లలు కెట్లు, రవ్వ, మెరిగే అను మూడు రకాల చేప పిల్లలన విడుదల చేయడం చిరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతు న్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించేసిందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో కుంటలలో చేపలు పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపించేసింది అని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణ ల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. గత ప్రభుత్వ%శీ% మత్స్యకారు లను ఆదుకోవడంలో విఫల మైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తపస్ జిల్లా కార్యదర్శుల ఎన్నిక

చేగుంట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 04:







తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా కార్యదర్శులుగా మెట్టు శేఖర్ ఎంపీపీఎస్ గోమారం, శివంపేట మండలం, ఈగ కృష్ణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిలా పూర్ కౌడిపల్లి మండలం, వడ్ల ప్రవీణ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్తివాడ పాపన్నపేట మండలం, అల్లం ఆంజనేయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదూరు,చిన్న శంకరం పేట్ మండలం,గొల్ల కృష్ణమూర్తి ప్రాథమి ఉన్నత పాఠశాల ఫరీద్ పూర్, హవెలి ఘన్ పూర్ మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

# రెండవ రోజు శ్రీ గాయత్రీ అవతారంలో అమ్మవారు


ప్రజా గొంతుగా న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా చిన్న ఇంద్రకీలాద్రిగా పిలువబడుతున్న,శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవిగా,దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలందుకుంటున్న అమ్మవారు "ఈ నెల 3 నుంచి 12 వరకు ఉత్సవాలు సాగనుండగా ప్రతిరోజు భక్తులకు నిత్యా ప్రసాదాలతో పాటుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు.ప్రతిరోజు కుంకుమ పూజ నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మరిమరి కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో భక్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో నవరాత్రి ఉత్సవాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 04:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండో రోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శాస్త్రిల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు.తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

# ముస్లిం యువతి పెళ్లికి కానుక అందజేత

## ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా,బచ్చన్నపేట మండల కేంద్రంలో లిమ్రా గార్డెన్ లో కొన్నే గ్రామానికి చెందిన జహారా బేగం అబ్దుల్లా కూతురు, జాస్మిన్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో పానుగంటి శ్రీనివాస్, జవాజి సత్యనారాయణ సార్, గర్దాస్ నాగభూషణం, కరీం కుదుస్, మోహన్,ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో దేవి నవరాత్రుల సందర్భంగా, అన్నదాన ప్రసాదానికి సహాయం చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 4: ములుగు జిల్లా కేంద్రంలో దుర్గా మాత మందిర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఆలయం నందు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా, అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి, లోకాలను కాపాడే తల్లి దుర్గా మాత ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ, దసరా హిందువుల ప్రత్యేక పండుగ ముఖ్యముగా దసరాను తెలుగు రాష్ట్రాల ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. పండుగను పది రోజుల పాటు జరుపు కుంటారు కనుకనే, దసరా పండుగ అని అంటారు. అలాగే తొమ్మిది రోజులు దుర్గా మాతను వివిధ రూపాలలో పూజించి అనంతరం పదవ రోజున దసరా జరుపు కుంటారని, అలాగే మొదటి మూడు రోజులు పార్వతి దేవికి, తదుపరి మూడు రోజులు లక్ష్మి దేవికి, చివరి మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తూ, అలాగే ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుండి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు. అలాగే ఈ దసరా పండుగ రోజునే రాముడు రావణుడిపై గెలిచిన రోజు, అలాగే పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు మీద నుండి ఆయుధాలు తీసుకున్న రోజు, అలాగే మహిషాసురుడు అనే రాక్షసుడు మీద జగన్మాత అయిన దుర్గా మాత తొమ్మిది రోజులు నిరాటంకంగా యుద్ధం చేసి విజయం సాధించిన పదవరోజు కనుకనే విజయదశమి అంటరాని అన్నారు. కావున లోకాలను కాపాడే ఆ జగన్మాత ప్రజలందరినీ చల్లగా ఉంచాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గా మాత అన్నదాన దాతలు బండారి మోహన్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మేడికొండ వెంకట రెడ్డి, ఆవుల ప్రశాంత్, దొంతిరెడ్డి లోకేష్ రెడ్డి, మద్రి రాకేష్, ఓంప్రకాష్, ఓజ్జల కుమార్, అహ్మద్ పాషా, మామిడిశెట్టి కోటి, కుక్కల నాగరాజు, చింత క్రాంతి, కట్టేకోళ్ల వెంకటేష్, పల్లె జైపాల్ రెడ్డి, పశిక బిక్షపతి, నగరకంటి మల్లేష్, చిక్కుల రాములు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి.

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

## ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :




ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమర శిలా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ప్రజలను అంటిపెట్టుకొని జుమాలకు సిద్ధం కావాలని ముఖ్యంగా పాలకులు ఓట్లప్పుడు ప్రజల్ని పావుల వాడుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్ని ప్రజా సమస్యల్ని విస్మరిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించి కలిసుండాల్సిన పేదల మధ్యన మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతుల్లో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసిన ఘనత మోడీ ప్రభుత్వాన్నిదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచారని నిత్యవసర వస్తువుల ధరలకు హద్దు అదుపు లేకుండా పోయిందని తద్వారా ప్రజల పైన ఆర్థిక ఫారాలు మోపబడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని హైదరాబాదులో హైడ్రా మూసి సుందరీకరణ పేరుతో పేదల గుడిసెలను తొలగించడం జరుగుతుందని వెంటనే ఆఖిల పక్షా రాజకీయ పార్టీలు .స్వచ్ఛంద సంస్థలు ప్రజాసంఘాలతో సమావేశ నిర్వహించి ప్రజాసంఘాల అభిప్రాయం మేరకు నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించిన తర్వాత , చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులకు సంబంధించిన రైతుబంధు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని అలాగే రెండు లక్షల లోపు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి 40% మంది రైతులకు రుణమాఫీ మాత్రమే జరిగిందని వెంటనే నూటికి నూరు శాతం రైతు రుణమాఫీ చేయాలని రైతు మరణిస్తే ఇచ్చే రైతు బీమా ను గత ప్రభుత్వం మాదిరిగా అమలు చేయాలని నల్లగొండ జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన డిండి ప్రాజెక్ట్ కు డిపిఆర్ ను ఆమోదించి రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య, నిరంజన్.గ్రామ కమిటీ సభ్యులు బాలయ్య,బూషిపాక వెంకటయ్య.చింతపల్లి వెంకటయ్య.బాలయ్య .నిరంజన్.బి రాములు .లక్ష్మయ్య .సైదమ్మ.బాలమని.తదితరులు పాల్గొన్నారు, అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బుష్పాక నిరంజన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి కుమార్ రెడ్డి (53) అతను గత సంవత్సరం నుండి మద్యానికి అలవాటు పడి ఆరోగ్యం క్షీణించి మానసికంగా బాధపడుతూ,జీవితం పై విరక్తి చెంది బుధవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి చికిత్స పొందుతూ మరణించాడని , అతని కొడుకు శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని పోత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు.

# బీరన్న గుడి పడారి గోడ భూమి పూజ...

**కార్యక్రమంలోఅధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి**

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి**




ఓదెల మండలంలోని గూడెంగ్రామంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరన్న గుడి ఆలయానికి చుట్టూ పదారి గోడ సిడిఎఫ్ నిధులు దాదాపు 5 లక్షలతో నిర్మాణం చేయడం కోసం భూమి పూజ చేసిన మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,, మండలంలోని ప్రతి ఆలయం అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే విజయ రమణారావు లక్ష్యం అని అన్నారు ఆలయాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తోటి సాధ్యమని అదేవిధంగా గూడెం నుండి కొమిర వరకు తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నారని త్వరలోనే దానికి 200 కోట్ల రూపాయలతో మండలాన్ని జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన మండలంగా అన్ని అంగుళాలతో అభివృద్ధి చేస్తామని ప్రతి గ్రామానికి లింకు రోడ్లు చేసి గ్రామాలను అభివృద్ధి వైపుకు తీసుకు వెళ్తామని ప్రతి గ్రామాన్ని మౌలికమైనటువంటి వసతులతో అభివృద్ధి ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో చేస్తామని అభివృద్ధి దాత ఎమ్మెల్యే వెంటే మనమంతా ఉండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అదేవిధంగా వ్యవసాయ క్షేత్రాల గాడికి వెళ్లే రహదారులను కూడా త్వరలోనే ప్రత్యేక నిధులతో మరమ్మతులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మల్లారెడ్డి.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్, పెద్దపెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్, కంకర కుమారస్వామి, కర్ర శ్రీధర్, ఉప్పుల ప్రశాంత్, కోలకాని కిషన్, ఇటిక్యాల కుశలయ్య, వీరముష్టి సతీష్, వీరముష్టి రమేష్, దెబ్బట మల్లేష్, తిప్పారపు రామ్ చందర్, తిప్పారపు అభిలాష్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీదేవి అవతారంలో దుర్గామాత



**ఆలింపురం గ్రామంలో పూజిస్తున్న భక్తులు**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గామాత నవరాత్రోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. అందులో బాగంగా రెండో రోజు అయిన శు క్రవారం అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచింది. బచ్చన్నపేట అలీంపూర్, కొన్నే, పోచన్నపేట, మన్సాన్పల్లి, కట్కూర్, కే సిరెడ్డి పల్లి, చిన్నరామన్ వర్ల తదితర గ్రామాల్లో అమ్మవార్లను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ప్రతీ రోజు దుర్గామాత పూజలు అందుకుంటుంది. భక్తులు ప్రత్యేకంగా దుస్తులు ధరించి మాల దరణ గావించారు. కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ సభ్యులు గంగరబోయిన నర్సిములు, కర్ణాకర్, దినేశ్, రమేశ్, పరమేశ్వర్, కమలాకర్, అనిల్, వేముల లక్ష్మన్, రాజు, మురళీ, కనుకరాజ్, అఖిల్. వేణుకుమార్, రామకృష్ణరెడ్డి, బాలరాజు, శేఖర్, సిద్ధులు, శ్రీకాంత్, స్వామి, గణేశ్, భక్తులు సింగారపు ఉజ్వల్ సిద్ధార్థ్ భార్గవ్, బిన్నూ తదితరులు పాల్గొన్నారు.